

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

పేదల పక్షపాతి ప్రధాని మోదీ

హైదర్‌నగర్, జూన్7 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పేదల పక్షపాతి అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీనగర్‌లోని రేషన్ షాపు ఎదుట శనివారం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, సీనియర్ నాయకులు రవీందర్‌రావు, నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీ పేదలందరికీ మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకే సారి ముందస్తుగా అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కమలాకర్‌రెడ్డి, కుమారచారి, శ్రీనాథ్, కవిత, కమల్, శ్రీకాంత్, సుబ్బారావు, రాహుల్, రమేష్, సిరి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో వ్యక్తి మృతి



మృతిచెందిన శ్రావణ్‌కుమార్

హైదర్‌నగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): హాస్టల్‌లో ఉంటున్న ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీ పోలీ‌స్‌స్టేషన్ పరిధిలోని అడ్డగుట్టలోని శ్రీనివాస్ మెన్స్ హాస్టల్‌లో బాచుపల్లికి చెందిన రేపాల శ్రావణ్‌కుమార్ (42) ఏడాదిగా ఉంటూ ఉద్యోగం కోసం అన్వేషిస్తున్నాడు. ఇతను పదేళ్లుగా మధుమేహంతో బాధపడుతున్నాడు. పది రోజుల క్రితం శ్రావణ్‌కు జ్వరం రావడంతో తల్లిదండ్రుల వద్దకు వెళ్లాడు. జ్వరం తగ్గడంతో ఇటీవలే తిరిగి హాస్టల్‌కు వచ్చాడు. శనివారం 11 గంటలకు తల్లికి ఫోన్ చేసి తాను బాగానే ఉన్నానని తెలిపాడు. శ్రావణ్ మధ్యాహ్నం హాస్టల్‌లో భోజనం చేసి మెట్లు ఎక్కుతూ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందా డు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. కాగా, అనారోగ్యం లేదా గుండెపోటుతో శ్రావణ్ మృతి చెంది ఉంటాడని తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రాందేవ్‌రావు హాస్పిటల్‌కు హరిత పురస్కారం



హరిత పురస్కారం అందుకున్న డా.యోబు, డా.స్వాతి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌కు హరిత పురస్కారం లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యశోదా హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాందేవ్‌రావు హాస్పిటల్ సీఈఓ డా.యోబు, డా. స్వాతి రెడ్డిలు ఈ అవార్డును అందుకున్నారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ, సేఫ్ బయో మెడికల్, ఎస్‌టీపీ, సోలార్ వినియోగం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని హరిత పురస్కారం అందజేశారని హాస్పిటల్ సీఈఓ తెలిపారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి: శ్రీకాంత్

మియాపూర్, జూన్7 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను ఈ నెల 8.19 తేదీల్లో మియాపూర్‌లో నిర్వహించడం జరుగుతుందని, వాటిని విజయవంతం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ ఏఐఎఫ్‌డీఎస్ కన్వీనర్ ముత్యైన్నగారి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శిక్షణకు సంబంధించిన కరపత్రంను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, చదువు కోసం దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరుగుతున్నాయని అందులో భాగంగానే తాము కూడా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రామాలయంలో రుద్రాభిషేకం

ఖైల్‌కాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ ఎంఐజీకాలనీలో గల శ్రీ రామాలయంలో శుక్రవారం అట్టహాసంగా జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా శనివారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం నూతన నూతన విగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. అనంతరం వేదపారాయణం, రుద్రాభిషేకం పఠనం వైభవంగా జరిగాయి. అనంతరం అన్న సమారాధన నిర్వహించగా భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ పూజల్లో భక్తులు

ఘనంగా ఆలయ వార్షిక వేడుకలు

రాయదుర్గం, జూన్7 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయి దత్త గణపతి ఆలయ ప్రారంభ 11వ వార్షిక వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయం స్వామివారికి కాగడ హారతి, గణతిపూజ, పుణ్యాహవచనం, మంటపారాధన, దత్తాత్రేయస్వామి, సాయిబాబాకు ప్రత్యేక పంచామృతాభిషేకం, రుద్రహోమం, నవగ్రహపూజ పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయకమిటీ సభ్యులు, పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



భక్తి శ్రద్ధలతో బక్రీద్

ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన నేతలు



కేపీహెచ్‌బీలో ఆత్మీయ ఆలింగనం



ఎల్లమ్మబండ ఈద్గాలో ముస్లిం మతపెద్దలతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని మసీదులో ముస్లింల ప్రార్థనలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : మత సామరస్యానికి ప్రతీక, త్యాగానికి ప్రతిరూపంగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. కేపీహెచ్‌బీ, ఎల్లమ్మబండ ఈద్గాలతో పాటు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేపీహెచ్‌బీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వివేకానందనగర్‌లో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎల్లమ్మబండలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

అల్లాపూర్, (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులలో ప్రార్థనల అనంతరం తమ ఇంట ఇచ్చిన కుర్బానీ తాలుకూ సగభాగాన్ని హిందూ, ముస్లిం బేధా భావం లేకుండా ఇరుగుపొరుగు పంచుకున్నారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినాన ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలంటూ అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహ బేగం ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి.గౌసుద్దీన్ పాల్గొన్నారు.



వివేకానందనగర్‌లో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్యాలయంలో బక్రీద్ వేడుకలు



కేపీహెచ్‌బీ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కుర్బానీకి తెచ్చిన మేకలతో అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహ బేగం



బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలో గల సంకల్ప్ గ్రౌండ్స్‌లో వేసవి శిక్షణ శిబిరంలో క్రీడాకారులు

క్రీడాకారులకు ప్రోత్సాహంతోనే ఉత్తమ ఫలితాలు : రమణ

ఖైల్‌కాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తే ఉత్తమ ఫలితాలను సాధించడంతో పాటు జాతీయ స్థాయిలో రాణిస్తారని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి.రమణ అన్నారు. బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలో గల సంకల్ప్ గ్రౌండ్స్‌లో నెలరోజుల పాటు ఉమ్మడి మెదక్‌జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో వి.వి.రమణ పాల్గొని క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేసి మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడాదిపొడవునా శిక్షణలు నిర్వహించి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించామని తెలిపారు.

క్రీడల వల్ల విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి మెరుగై.. చురుగ్గా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సంయుక్త కార్యదర్శి కమల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాధిక మంతెన,ఉమ్మడి మెదక్ జిల్లా సంయుక్త కార్యదర్శి పాషా, కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకట్‌రావు, వెంకట్‌రెడ్డి, సంకల్ప్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 17, వంకాయ 23, బెండకాయ 40, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకరకాయ 42, బీరకాయ 40, క్యాబేజీ 13, బీన్స్ 85, క్యారెట్ 35, గోబి పువ్వు 28, దొండకాయ 23, చిక్కుడు కాయ 75, గోరు చిక్కుడు 37, బీట్‌రూట్ 23, క్యాప్సికం 57, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 75, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 33, ముల్లంగి 4-5, చిలగడ దుంప 26, గుమ్మడికాయ 20, నిమ్మకాయలు 30-40, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 75, కరివేపాకు 70, పర్వల్ రూ.60, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కేపీహెచ్‌బీలో బడిబాట



కేపీహెచ్‌బీలో 'బడిబాట'లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని భువన విజయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ శనివారం బడిబాట నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఎల్ఐజీ, ఎంఐజీ గృహాల్లో నివాసం ఉంటున్న ప్రజలను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. పాఠశాలకు వచ్చి అక్కడి బోధన, సౌకర్యాల గురించి తెలుసుకోండి సూచించారు. ఉచిత విద్యతో పాటు బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అన్నీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. పేదలు తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఇదొక మంచి అవకాశం అన్నారు.

రేషన్.. పరేషాన్!

- ఒకేసారి మూడు నెలల బియ్యం
- సాఫ్ట్‌వేర్ సమస్యలతో ఇటు డీలర్లు, అటు ప్రజల ఇబ్బందులు
- తెల్లవారుజామున 4 గంటలకే లైన్లు



గోపీనగర్‌లోని రేషన్ షాపువద్ద బియ్యం తీసుకుంటున్న ప్రజలు

గచ్చిబౌలి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సరఫరాచేస్తున్న రేషన్ బియ్యం కోసం ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. రెండు ప్రభుత్వాలు ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వడంతో ఇటు రేషన్ డీలర్, అటు పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ఒకరు రేషన్ తీసుకోవాలంటే సుమారు అరగంట సమయం పడుతుంది. మధ్యలో బ్లూటూత్ కనెక్షన్ పోతే మరో 10 నిమిషాల సమయం పడుతుందని డీలర్లు వాపోతున్నారు. ఒక్కసారి మూడు నెలల సరుకులు ఒకేసారా జారీ చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. గతంలో ప్రతీ నెల 1 నుంచి 10 వ తేదీలోగా అందరికి సరుకులు ఇచ్చేవాళ్లం. ఇప్పుడు నెలంతా పూర్తిగా షాపులోనే పనిచేయాల్సి వస్తుందని డీలర్లు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఒక నెల సరుకుల కోసం సుమారు 4 సార్లు తంబింగ్ చేయాల్సి వస్తుందని, గతంలో ఒక్కసారి చేస్తే చాలని డీలర్లు చెబుతున్నారు. ప్రజలు ఉదయం 4 గంలకే వచ్చి క్యూ కడుతూ గోలచేస్తున్నారని, వారిని సముదాయించడం తమవల్ల కావడంలేదని తమకు తలకు మించిన భారం అవుతుందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా మళ్లీ పాత పద్ధతిలోనే రేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డీలర్లు చీఫ్ రేషనింగ్ అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు. తెల్లవారుజాము 4 గంటలకు వచ్చి లైన్లల్లో నిలబడినా తమకు బియ్యం దొరుకుతాయనే ఆశలేదని ప్రజలు వాపోతున్నారు. ఇలా రోజుల తరబడి రేషన్ కోసం తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎవరు ముందు వస్తే వారికే బియ్యం అందుతున్నాయని, ఇలా పాతకాలంలో ఉండేదని మళ్లీ ఇప్పుడు చూస్తున్నామని వారు తెలిపారు. డీలర్ ఒక రోజు 50 మందికి మాత్రమే రేషన్ ఇస్తున్నారని అది కూడా ముందు వచ్చి లైన్‌లో నిలబడిన వారికి టోకెన్లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు కొత్త పద్ధతిలో కాకుండా తిరిగి పాత పద్ధతిలోనే రేషన్ ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కొత్త సాఫ్ట్‌వేర్ వల్ల ఇబ్బందులు

అధికారులు కొత్త సాఫ్ట్‌వేర్ తీసుకురావడం వల్ల తరచూ ఇబ్బందులు వస్తున్నాయి. ఒక్కోసారి తంబింగ్ మిషన్‌కు వేయింగ్ కు కనెక్షన్ ఉన్న బ్లూటూత్ ఒక్కోసారి కట్ అవుతుందని అదీ.. మళ్లీ కనెక్షన్ వచ్చేవరకు సుమారు 10 నుంచి 15 నిమిషాల సమయం పడుతుంది. ఒకేసారి మూడు నెలల రేషన్ ఒకే నెలలో ఇవ్వడం వల్ల సుమారు 10 సార్లు తంబింగ్ తీసుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధికారులకు చెబితే తొందరపడకు అన్నీ సర్దుకుంటాయంటూ దాటవేస్తున్నారు. ప్రజలెవరూ వినిపించుకోవాడం లేదు. ఒక్కోసారి పోలీసులను రప్పించాల్సి వస్తుంది.

- యాదాగౌడ్, డీలర్, గోపీనగర్

రోజుల తరబడి డీలర్ల చుట్టూ..



ఈ రోజు సెలవు ఉండడం వల్ల రేషన్ దొరికింది. ఉదయం 4 గంటలకు వస్తే 12.40కు రేషన్ ఇస్తున్నారు. రోజుల తరబడి డీలర్ల చుట్టు ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం తిరిగి పాత పద్ధతిలోనే రేషన్ ఇవ్వాలి.

- శవరాణి, పాపిరెడ్డి కాలనీ

తెల్లవారుజామున 4 గంటలకు వచ్చాను



తెల్లవారుజామున 4 గంటలకు వచ్చి లైనులో నిలబడితే 12 గంటలకు రేషన్ దొరికింది. పాత పద్ధతిలో ఇస్తేనే బాగుంటుంది. 10 నిమిషాల్లో ఒకరు తీసుకొని వెళ్లేవారు. ఇప్పుడు ఒక్కరికి 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. గంటల తరబడి ఎండలో నిలబడలేము.

- మహేశ్, గోపీనగర్

సాఫ్ట్‌వేర్‌ను మారుస్తున్నాం

సాఫ్ట్‌వేర్‌లో సమస్యలు తలెత్తాయి, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయాం. త్వరలో సాఫ్ట్‌వేర్‌ను మారుస్తాం. మూడు నిమిషాల్లో రేషన్‌తీసుకునే విధంగా సాఫ్ట్‌వేర్‌ను తీసుసుకువస్తున్నాము.

- పుల్లయ్య, ఏఎస్‌ఓ, శేరిలింగంపల్లి

'గాంజా' అడ్డాగా చాకలివాణి కుంట

గచ్చిబౌలి, జూన్7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుకభాగంలో యువకులకు గాంజా అడ్డాగా మారింది. చాకలివాణి కుంట కిందిభాగంలో ఉన్న లింగంపల్లి, పాపిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన యువత సుమారు 20 నుంచి 30 మంది వరకు ప్రతీ రోజు ఉదయం 10నుంచి రాత్రి 8 గంటలవరకు గాంజా తాగుతూ ఉంటా రు. నిత్యం ఇక్కడ గొడవలు జరుగుతాయని ఆదర్శనగర్ కాలనీ వాసులు తెలిపారు. విషయాన్ని చందానగర్ పోలీసులకు తెలియజేసినా ప్రయోజనమేమీ కనిపించలేదని విచారం వ్యక్తంచేస్తున్నారు. 15నుంచి 25 సంవత్సరాల లోపు యువకులు నిత్యం ఇక్కడ తిష్టవేసి ఉంటారని తెలిపారు. వారంతా ఇక్కడే భోజనాలు చేస్తుంటారని వీరు కాలనీకి సంబంధంలేని వారన్నారు. రెండు మూడు కుటుంబాలు వారి ఆగడాలను భరించలేక ఇతర ప్రాంతాలకు వెల్లినట్లు కాలనీ వాసులు చెబుతున్నారు.



ప్రధాని మోదీ చిత్రటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

పేదల పక్షపాతి ప్రధాని మోదీ

హైదర్‌నగర్, జూన్7 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పేదల పక్షపాతి అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీనగర్‌లోని రేషన్ షాపు ఎదుట శనివారం బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, సీనియర్ నాయకులు రవీందర్‌రావు, నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీ పేదలందరికీ మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకే సారి ముందస్తుగా అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కమలాకర్‌రెడ్డి, కుమారచారి, శ్రీనాథ్, కవిత, కమల్, శ్రీకాంత్, సుబ్బారావు, రాహుల్, రమేష్, సిరి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో వ్యక్తి మృతి



మృతిచెందిన శ్రావణ్‌కుమార్

హైదర్‌నగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): హాస్టల్‌లో ఉంటున్న ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడ్డగుట్టలోని శ్రీనివాస్ మెన్స్ హాస్టల్‌లో బాచుపల్లికి చెందిన రేపాల శ్రావణ్‌కుమార్ (42) ఏడాదిగా ఉంటూ ఉద్యోగం కోసం అన్వేషిస్తున్నాడు. ఇతను పదేళ్లుగా మధుమేహంతో బాధపడుతున్నాడు. పది రోజుల క్రితం శ్రావణ్‌కు జ్వరం రావడంతో తల్లిదండ్రుల వద్దకు వెళ్లాడు. జ్వరం తగ్గడంతో ఇటీవలే తిరిగి హాస్టల్‌కు వచ్చాడు. శనివారం 11 గంటలకు తల్లికి ఫోన్ చేసి తాను బాగానే ఉన్నానని తెలిపాడు. శ్రావణ్ మధ్యాహ్నం హాస్టల్‌లో భోజనం చేసి మెట్లు ఎక్కుతూ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందా డు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. కాగా, అనారోగ్యం లేదా గుండెపోటుతో శ్రావణ్ మృతి చెంది ఉంటాడని తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రాందేవ్‌రావు హాస్పిటల్‌కు హరిత పురస్కారం



హరిత పురస్కారం అందుకున్న డా.యోబు, డా.స్వాతి

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌కు హరిత పురస్కారం లభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యశోదా హాస్పిటల్, హెల్ప్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాందేవ్‌రావు హాస్పిటల్ సీఈఓ డా.యోబు, డా. స్వాతి రెడ్డిలు ఈ అవార్డును అందుకున్నారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ, సేఫ్ బయో మెడికల్, ఎస్‌టీపీ, సోలార్ వినియోగం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని హరిత పురస్కారం అందజేశారని హాస్పిటల్ సీఈఓ తెలిపారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి: శ్రీకాంత్

మియాపూర్, జూన్7 (ఆంధ్రజ్యోతి): అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను ఈ నెల 8.19 తేదీల్లో మియాపూర్‌లో నిర్వహించడం జరుగుతుందని, వాటిని విజయవంతం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ ఏఐఎఫ్‌డీఎస్ కన్వీనర్ ముత్యైన్నగారి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శిక్షణకు సంబంధించిన కరపత్రంను అవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, చదువు కోసం దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరుగుతున్నాయని అందులో భాగంగానే తాము కూడా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రామాలయంలో రుద్రాభిషేకం

ఖేల్‌కాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ ఎంఐజీకాలనీలో గల శ్రీ రామాలయంలో శుక్రవారం అట్టహాసంగా జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా శనివారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం నూతన నూతన విగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. అనంతరం వేదపారాయణం, రుద్రాభిషేకం పఠనం వైభవంగా జరిగాయి. అనంతరం అన్న సమారాధన నిర్వహించగా భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ పూజల్లో భక్తులు

ఘనంగా ఆలయ వార్షిక వేడుకలు

రాయదుర్గం, జూన్7 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయి దత్త గణపతి ఆలయ ప్రారంభ 11వ వార్షిక వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయం స్వామివారికి కాగడ హారతి, గణతిపూజ, పుణ్యహావచనం, మంటపారాధన, దత్తాత్రేయస్వామి, సాయిబాబాకు ప్రత్యేక పంచామృతాభిషేకం, రుద్రహోమం, నవగ్రహపూజ పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయకమిటీ సభ్యులు, పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



రేషన్.. పరేషాన్!

- ఒకేసారి మూడు నెలల బియ్యం
- సాఫ్ట్‌వేర్ సమస్యలతో ఇటు డీలర్లు, అటు ప్రజల ఇబ్బందులు
- తెల్లవారుజామున 4 గంటలకే లైన్లు



గోపీనగర్‌లోని రేషన్ షాపువద్ద బియ్యం తీసుకుంటున్న ప్రజలు

గచ్చిబౌలి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సరఫరాచేస్తున్న రేషన్ బియ్యం కోసం ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. రెండు ప్రభుత్వాలు ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వడంతో ఇటు రేషన్ డీలర్, అటు పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ఒకరు రేషన్ తీసుకోవాలంటే సుమారు అరగంట సమయం పడుతుంది. మధ్యలో బ్లూటూత్ కనెక్షన్ పోతే మరో 10 నిమిషాల సమయం పడుతుందని డీలర్లు వాపోతున్నారు. ఒక్కసారి మూడు నెలల సరుకులు ఒకేసారా జారీ చేయడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. గతంలో ప్రతీ నెల 1 నుంచి 10 వ తేదీలోగా అందరికి సరుకులు ఇచ్చేవాళ్లం. ఇప్పుడు నెలంతా పూర్తిగా షాపులోనే పనిచేయాల్సి వస్తుందని డీలర్లు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఒక నెల సరుకుల కోసం సుమారు 4 సార్లు తంబింగ్ చేయాల్సి వస్తుందని, గతంలో ఒక్కసారి చేస్తే చాలని డీలర్లు చెబుతున్నారు. ప్రజలు ఉదయం 4 గంలకే వచ్చి క్యూ కడుతూ గోలచేస్తున్నారని, వారిని సముదాయించడం తమవల్ల కావడంలేదని తమకు తలకు మించిన భారం అవుతుందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా మళ్లీ పాత పద్ధతిలోనే రేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డీలర్లు చీఫ్ రేషనింగ్ అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు. తెల్లవారుజాము 4 గంటలకు వచ్చి లైన్లల్లో నిలబడినా తమకు బియ్యం దొరుకుతాయనే ఆశలేదని ప్రజలు వాపోతున్నారు. ఇలా రోజుల తరబడి రేషన్ కోసం తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎవరు ముందు వస్తే వారికే బియ్యం అందుతున్నాయని, ఇలా పాతకాలంలో ఉండేదని మళ్లీ ఇప్పుడు చూస్తున్నామని వారు తెలిపారు. డీలర్ ఒక రోజు 50 మందికి మాత్రమే రేషన్ ఇస్తున్నారని అది కూడా ముందు వచ్చి లైన్‌లో నిలబడిన వారికి టోకెన్లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు కొత్త పద్ధతిలో కాకుండా తిరిగి పాత పద్ధతిలోనే రేషన్ ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కొత్త సాఫ్ట్‌వేర్ వల్ల ఇబ్బందులు

అధికారులు కొత్త సాఫ్ట్‌వేర్ తీసుకురావడం వల్ల తరచూ ఇబ్బందులు వస్తున్నాయి. ఒక్కోసారి తంబింగ్ మిషన్‌కు వేయింగ్ కు కనెక్షన్ ఉన్న బ్లూటూత్ ఒక్కోసారి కట్ అవుతుందని అదీ.. మళ్లీ కనెక్షన్ వచ్చేవరకు సుమారు 10 నుంచి 15 నిమిషాల సమయం పడుతుంది. ఒకేసారి మూడు నెలల రేషన్ ఒకే నెలలో ఇవ్వడం వల్ల సుమారు 10 సార్లు తంబింగ్ తీసుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధికారులకు చెబితే తొందరపడకు అన్నీ సర్దుకుంటాయంటూ దాటవేస్తున్నారు. ప్రజలెవరూ వినిపించుకోవాడం లేదు. ఒక్కోసారి పోలీసులను రప్పించాల్సి వస్తుంది.

- యాదాగౌడ్, డీలర్, గోపీనగర్

రోజుల తరబడి డీలర్ల చుట్టూ..



ఈ రోజు సెలవు ఉండడం వల్ల రేషన్ దొరికింది. ఉదయం 4 గంటలకు వస్తే 12.40కు రేషన్ ఇస్తున్నారు. రోజుల తరబడి డీలర్ల చుట్టు ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం తిరిగి పాత పద్ధతిలోనే రేషన్ ఇవ్వాలి.

- శవరాణి, పాపిరెడ్డి కాలనీ

తెల్లవారుజామున 4 గంటలకు వచ్చాను



తెల్లవారుజామున 4 గంటలకు వచ్చి లైనులో నిలబడితే 12 గంటలకు రేషన్ దొరికింది. పాత పద్ధతిలో ఇస్తేనే బాగుంటుంది. 10 నిమిషాల్లో ఒకరు తీసుకొని వెళ్లేవారు. ఇప్పుడు ఒక్కరికి 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. గంటల తరబడి ఎండలో నిలబడలేము.

- మహేశ్, గోపీనగర్

సాఫ్ట్‌వేర్‌ను మారుస్తున్నాం

సాఫ్ట్‌వేర్‌లో సమస్యలు తలెత్తాయి, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయాం. త్వరలో సాఫ్ట్‌వేర్‌ను మారుస్తాం. మూడు నిమిషాల్లో రేషన్‌తీసుకునే విధంగా సాఫ్ట్‌వేర్‌ను తీసుసుకువస్తున్నాము.

- పుల్లయ్య, ఏఎస్‌ఓ, శేరిలింగంపల్లి



బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీలో గల సంకల్ప్ గ్రౌండ్స్‌లో వేసవి శిక్షణ శిబిరంలో క్రీడాకారులు

క్రీడాకారులకు ప్రోత్సాహంతోనే ఉత్తమ ఫలితాలు : రమణ

ఖేల్‌కాలనీ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తే ఉత్తమ ఫలితాలను సాధించడంతో పాటు జాతీయ స్థాయిలో రాణిస్తారని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి.రమణ అన్నారు. బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీలో గల సంకల్ప్ గ్రౌండ్స్‌లో నెలరోజుల పాటు ఉమ్మడి మెదక్‌జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకను నిర్వహించారు. కార్యక్రమంలో వి.వి.రమణ పాల్గొని క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేసి మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడాదిపొడవునా శిక్షణలు నిర్వహించి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించామని తెలిపారు.

క్రీడల వల్ల విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి మెరుగై.. చురుగ్గా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సంయుక్త కార్యదర్శి కమల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాధిక మంతెన,ఉమ్మడి మెదక్ జిల్లా సంయుక్త కార్యదర్శి పాషా, కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకట్‌రావు, వెంకట్‌రెడ్డి, సంకల్ప్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను తవ్వారు.. వదిలేశారు

- అర కిలోమీటర్ ప్రయాణానికి అరగంట సమయం
- పట్టించుకోని అధికారులు.. వాహనదారుల ఇబ్బందులు



వీడియో కాలనీలో రోడ్డు దుస్థితి

మియాపూర్, జూన్7 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల పేరుతో రోడ్లను తవ్వుతున్నారు. కానీ సరిగా పూడ్చడం లేదు. అర కిలో మీటర్ ప్రయాణానికి అర గంట సమయం పడుతుంది. చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ టాకీ టౌన్ వీడియో కాలనీ-ప్రగతి నగర్ వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. ఇటీవల డ్రైనేజీ అభివృద్ధి పనుల కోసం తవ్విన రోడ్డును పూడ్చారు.. కానీ ప్యాచ్ వర్క్ చేయ్యలేదు. రోడ్డుపై గోతుల, మ్యాన్‌హోల్స్ పనులు పూర్తి చేయలేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో కేవలం అరకిలోమీటర్ ప్రయాణానికి గతంలో 5నిమిషాలు సమయం పట్టేది. ఇప్పుడు నెల రోజులుగా ట్రాఫిక్ జామ్‌తో రోడ్డు పొడవునా కిలో మీటర్ వాహనాలు నిలిచిపోవడంతో 40 నిమిషాలు పడుతుంది. పనులు పూర్తి కాకముందేవాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. మరోపక్క డ్రైనేజీనీరు ఇండ్లలోకి, అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి మురుగు నీరు వెళుతుంది. అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.





వీడియో కాలనీ నుంచి ప్రగతినగర్ వరకు అధ్వానంగా ఉన్న రోడ్లు

'గాంజా' అడ్డాగా చాకలివాణి కుంట

గచ్చిబౌలి, జూన్7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుకభాగంలో యువకులకు గాంజా అడ్డాగా మారింది. చాకలివాణి కుంట కిందిభాగంలో ఉన్న లింగంపల్లి, పాపిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన యువత సుమారు 20 నుంచి 30 మంది వరకు ప్రతీ రోజు ఉదయం 10నుంచి రాత్రి 8 గంటలవరకు గాంజా తాగుతూ ఉంటారు. నిత్యం ఇక్కడ గొడవలు జరుగుతాయని ఆదర్శనగర్ కాలనీ వాసులు తెలిపారు. విషయాన్ని చందానగర్ పోలీసులకు తెలియజేసినా ప్రయోజనమేమీ కనిపించలేదని విచారం వ్యక్తంచేస్తున్నారు. 15నుంచి 25 సంవత్సరాల లోపు యవకులు నిత్యం ఇక్కడ తిష్టవేసి ఉంటారని తెలిపారు. వారంతా ఇక్కడే భోజనాలు చేస్తుంటారని వీరు కాలనీకి సంబంధంలేని వారన్నారు. రెండు మూడు కుటుంబాలు వారి ఆగడాలను భరించలేక ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు కాలనీ వాసులు చెబుతున్నారు.

జీహెచ్ఎంసీ నిబంధనలు బేఖాతర్!

ఇద్దరిపై కేసు నమోదు

జీడిమెట్ల, జూన్7 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం సాగించి అధికారుల ఉత్తర్వులను బేఖాతర్ చేసిన ఇద్దరు ఇంటి యజమానులపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ ప్రధాన రహదారిలో సంధ్యారాణి, శైలజ అనే ఇద్దరు మహిళల పేరు మీద అక్రమంగా భవన నిర్మాణం చేపట్టారు. పలుమార్లు సీజ్ చేసినా లెక్క చేయకుండా పూర్తిచేసి ఆసుపత్రి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో అక్రమ నిర్మాణదారులు ఇద్దరిపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



హఫీజ్‌పేట్‌లో ప్రార్థనల్లో కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఈద్గా గ్రౌండ్‌లో ప్రార్థనల్లో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

త్యాగాలకు ప్రతీక.. బక్రీద్



మసీదుల వద్ద శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ముస్లింలు

ఈద్గాలు, మసీదులలో ముస్లిం సోదరుల ప్రార్థనలు



ఖానామెట్ ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులు

మియాపూర్, చందానగర్, జూన్7 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శనివారం పలు ఈద్గాల వద్ద, మసీదులలో ముస్లీం సోదరులు నమాజ్ చేశారు. చందానగర్ డివిజన్‌లోని వేముకుంట ఈద్గావద్ద పలుకాలనీకు చెంది న ముస్లింలు ప్రార్థనలు చేశారు. హఫీజ్‌పేట్, ఖానామెట్, శేరిలింగంపల్లి, రాయదుర్గం తదితర ఈద్గాల వద్ద కుటుంబ సమేతంగా నమాజ్ చేశారు. చందానగర్ వేముకుంట ఈద్గ వద్ద జరిగిన ప్రార్థనలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ చౌరస్తా ఉన్న ఈద్గా గ్రౌండ్‌లో, హఫీజ్‌పేట్ ఖానామెట్ ఈద్గాల వద్ద కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ ప్రార్థనలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికోసం కట్టుబడి ఉందన్నారు. వారి కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ముస్లింలు

హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి): మతసామరస్యానికి, త్యాగానికి బక్రీద్ పండుగ ప్రతీకని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ఆల్విన్‌కాలనీకి చెందిన ముస్లింలు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి, ప్రసాద్, రామచంద్రారెడ్డి, అనిల్, ఇస్మాయిల్, మున్నా, కైసర్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో..

గచ్చిబౌలి, (ఆంధ్రజ్యోతి): త్యాగాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని శేరిలింగంపల్లిలో మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. లింగంపల్లి, గోపీనగర్, నెహ్రూనగర్, మసీదుబండ, కొత్తగూడ, ప్రేమ్‌నగర్, కొండాపూర్, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల్లో ఉన్న ఈద్గాల వద్ద ఉదయం భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఎంఐజీకాలనీలో..

ఖేల్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీలోగల మసీదుల వద్ద శనివారం వేలాదిమంది ముస్లింలు ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రార్థనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భెల్ టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, రామచంద్రాపురం పోలీసులు ప్రత్యేక్య ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా బీహెచ్ఈఎల్, ఎంఐజీకి వెళ్లే ప్రాంతంలో గొర్రెపోతుల విక్రయాలు జోరుగా సాగాయి. బక్రీద్ సందర్భంగా భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరదరాజన్ భెల్ అధికార, గుర్తింపు కార్మిక సంఘాల కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఎంఐజీకాలనీలో ఫేజ్ 1,2లలో గల మసీదుల వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ కో ఆర్డినేటర్ రాష్ట్ర ఆదర్శ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

బీజేవైఎం చింతల్ డివిజన్ అధ్యక్షుడిగా కోడి ఆదిత్య



కుత్బుల్లాపూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ పరిధిలోని చింతల డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడిగా కోడి ఆదిత్య నియమితులయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు రాజేష్‌చారి శనివారం ఆదిత్యను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు కట్టబెట్టిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలని, పార్టీని మరింత అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడతానని ఆదిత్య తెలిపారు.

కాంగ్రెస్ నాయకురాలి కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

దుండిగల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ ద్వారకానగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శంకరమ్మ యాదవ్ క్యాన్సర్‌తో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆమె మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులు రాజు యాదవ్ తదితరులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని ధైర్యం చెప్పారు. శంకరమ్మ యాదవ్ మృతదేహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?

● అధికారుల తీరుపై అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆగ్రహం

పేట్‌బషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు వెంకటేష్‌గౌడ్, చందన్, సిద్ధార్థ, బాలకృష్ణ మాట్లాడుతూ, జీడిమెట్ల గ్రామం హరిజన బస్తీలో 20 ఫీట్ల మేర రోడ్డును ఆక్రమించి జీ+2 భవనాన్ని నిర్మించారని, ఆ భవన నిర్మాణానికి అనుమతులు కూడా లేవని పలుమార్లు అధికారులకు, స్వయంగా ఉప కమిషనర్ నర్సింహులుకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని వారు ఆరోపించారు. చిన్న చిన్న బస్తీల్లో ఉన్న రోడ్డులో పెద్ద వాహనాలు బస్తీలోకి రాకుండా నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి భవనంపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



అందంగా కనిపిస్తున్న పార్కు

ఆహ్లాదకరంగా ఎన్‌సీఎల్ కాలనీ పార్కు

కుత్బుల్లాపూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ పరిధి ఎన్‌సీఎల్ కాలనీలోని పార్కు ఆహ్లాదాన్ని అందిస్తోంది. గతంలో ఈ స్థలమంతా పిచ్చి మొక్కలతో దర్శనమిచ్చేది. సంక్షేమ సంఘాల ప్రతినిధులు అధికారులు, పాలకుల సహకారంతో అభివృద్ధి చేసుకున్నారు. వాటర్‌ట్యాంక్ చుట్టూ ఉన్న పార్కును ప్రయోజనకరంగా మార్చుకున్నారు. మధ్యలో గ్రీనరీ, చుట్టూ వాకింగ్ ట్రాక్, మధ్యలో కూర్చునేందుకు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసుకున్నారు. ఏది ఏమైనా పార్కును అందుబాటులోకి తేవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వాకింగ్ ట్రాక్



పార్కులోని సిమెంట్ బెంచీలు

మృతుడి వివరాల కోసం రెండు బృందాలతో ఆరా

పేట్‌బషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన యువకుడి వివరాల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. పేట్‌బషీరాబాద్ లోని రోడ్డు డివైడర్ మధ్యలోని చెట్ల పొదల్లో కుళ్లిన స్థితిలో పడి ఉన్న సుమారు 20 నుంచి 30 మధ్య వయస్సు గల యువకుడి మృతదేహాన్ని స్థానిక పోలీసులు శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు రెండు టీమ్‌లను ఏర్పాటు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతుడి వివరాలు సేకరించేందుకు పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా మృతుడి ఒంటిపై ఉన్న నీలి రంగు టీషర్టుపై అగర్వాల్ వాటర్ ట్యాంక్ అనే పేరు ఉంది. దీని ఆధారంగా హైదరా బాద్‌లో అగర్వాల్ వాటర్ సప్లై ఎక్కడెక్కడ ఉందో అనే లిస్టును పోలీసులు తెప్పించుకొని ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా అన్ని ప్రాంతాలకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు.

పాఠశాల ముందు చెత్తను తొలగించాలి



పాఠశాల ముందు పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): చిన్నారులు పరిశుభ్ర వాతావరణంలో పచ్చని చెట్ల మధ్య ప్రశాంతంగా, ఉల్లాసంగా విద్యను అభ్యసించాల్సి ఉండగా, పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది. ప్రభుత్వ పాఠశాల ముందు స్థానికులు చెత్తవేయడంతో గుట్టలుగా పేరుకుపోయింది. గాజులరామారం, సూరారం డివిజన్లకు మధ్యలో ఉన్న నెహ్రూనగర్ బొందలగడ్డ ప్రహరీ పక్కన బస్తీవాసులు చెత్త వేస్తున్నారు. దీంతో పందులు, కుక్కలు, దోమల స్వైరవిహారంతో సమీపంలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విషజ్వరాల బారినపడే ఆకాశం ఉంది. త్వరలో పాఠశాలలు పునఃప్రారంభం కానుండగా, ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు చెత్త తొలగింపునకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో స్కూల్ ముందు పేరుకుపోయిన చెత్త కారణంగా చిన్నారులు, స్థానికులు రోగాల బారిన పడే అవకాశం ఉందని, తక్షణమే చెత్తను తొలగించి పిల్లలు, రోగాల బారిన పడకుండా ప్రజల సంక్షేమానికి సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

కుత్బుల్లాపూర్/పేట్ బషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ముస్లింలు శనివారం బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలతో పాటు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన వేడుకల్లో కుల, మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని అలాయ్ బలాయ్ తెలుపుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ డీపోచంపల్లిలోని సర్వే నంబర్ 120లో జరిగిన వేడుకలకు హాజరై ముస్లింలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ హమీద్, హాజీ, మహ్మద్ అఫ్జర్, తల్వార్, హాస్సేన్, అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్ మున్సిపాలిటీ 120 కాలనీలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



చింతల్ డివిజన్‌లో జరిగిన బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు



బక్రీద్ వేడుకల్లో చిన్నారులు



వార్షికోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు

వైభవంగా అభయాంజనేయ ఆలయ దశమ వార్షికోత్సవాలు

కుత్బుల్లాపూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకటేశ్వరనగర్‌లోని శ్రీహరిహర అభయాంజనేయ స్వామి ఆలయ దశమ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ముఖద్వారం పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికులు కలిసికట్టుగా ఉండి వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, మధుకర్‌రెడ్డి, చింతల మహేష్ యాదవ్, కృష్ణారెడ్డి, నాగదీప్ తదితరులు పాల్గొన్నారు.

పనసపండు.. పోషకాలు మెండు!

● మంచి రుచి, సువాసన

● ప్రధాన రోడ్ల పక్కన జోరుగా విక్రయాలు



నోరూరించే పనస తొనలు



రోడ్డు పక్కన పనస కాయలు విక్రయిస్తున్న వ్యాపారి

షాపూర్‌నగర్, జూన్ 7 (ఆంధ్ర జ్యోతి): ఈ సీజన్‌లో వచ్చే పండ్లలో పనస ఒకటి. వీటిలోని తొనలు తినడానికి మంచి రుచి, సువాసన కలిగి ఉంటాయి. ఈ సీజన్‌లో వచ్చే పనస పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో తాజా పనస పండ్లు లభిస్తున్నాయి. సైజును బట్టి వ్యాపారులు రేట్లు నిర్ణయిస్తున్నారు. కేజీ రూ. 100 చొప్పున సైజును బట్టి 500, 700 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు. కుత్బుల్లాపూర్ నిరయోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పనస పండ్లను రోడ్ల వెంబడి, మార్కెట్‌ల్లో జోరుగా విక్రయిస్తున్నారు. షాపూర్‌నగర్, సూరారం, సబ్‌స్టేషన్, చింతల్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల పాంత్రాల్లో చిరు వ్యాపారులు అమ్మకాలు జరుపుతున్నారు.

ఆరోగ్యానికి ఎంతో మేలు..

పనస పండులో విటమిన్ ఏ,సీ,బీ6, థయామిన్, రిబోఫ్లేవిన్, కాల్సియం, పోటాషియం, మెగ్నీషియం, ఐరన్, జింక్, ఫైబర్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలుచేస్తాయి. పనస పండులో ఉండే విటమిన్ సీ, ఆక్సిడెంట్‌లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. పనస పండులో పొటాషియం అధికంగా ఉండటంతో రక్తపోటును తగ్గించి గుండె సంబంధిత వ్యాధులను నివారించడానికి సహాయపడుతుంది. పనస పండులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బురువును నియంత్రించడంలో ఎంతగానో దోహదపడుతుంది. ఆక్సిడెంట్‌లు, ఫైటోన్యూట్రియంట్లు క్యాన్సర్ నిరోధక శక్తిని కలిగిఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం ఎముకల బలోపేతానికి తోడ్పడతాయి. విటమిన్ ఏ, బీ6 మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. పనస ఆకులు, వేర్లు చర్మసంబంధిత వ్యాధులను తగ్గిస్తాయి. పనసలో ఉండే గ్లైసెమిక్ మధుమేహం ఉన్న వారి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో ఉపయోగపడుతుంది.

సీజనల్ పండ్లతో రోగనిరోధక శక్తి పెంపు



సీజనల్ పండ్లు తింటే రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంతో పాటు మెరిసే చర్మం సొంతం చేసుకోవచ్చు. ఈసీజన్‌లో వచ్చే పనస పండ్లు తొనలు తీయడానికి కొంచం కష్టంగా ఉన్నా రుచికి రుచి, మంచివాసనతో కూడి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయి. పనస పండును వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తగిన మోతాదులో తీసుకొంటే ఇందులో ఉండే పోషకాలు మనకు ఉపయోగకరంగా ఉంటాయి.

- డాక్టర్ ఎండీ హుస్సేన్, పీపుల్స్ ఆసుపత్రి సూరారం

ప్రమాదభరితంగా మ్యాన్‌హోల్



పేట్‌బషీరాబాద్, జూన్ 7(ఆంధ్ర జ్యోతి): జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డలోని రేషన్ షాపునకు వెళ్లే వీధిలో మ్యాన్‌హోల్ ధ్వంసమై ప్రమాదకరంగా తయారైంది. రేషన్ షాపునకు వచ్చే వాహనదారులు మ్యాన్‌హోల్‌పై రాకపోకలు సాగిస్తుండటంతో కప్పు పైకి లేసి పడిపోతున్నారు. మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలని అధికారులు, సిబ్బందికి తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పం దించి, మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

బాచుపల్లి బీజేపీ నూతన కార్యవర్గం ఎంపిక



అధ్యక్షుడు ప్రసాద్‌రాజు

నిజాంపేట్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి బీజేపీ నూతన కార్యవర్గాన్ని అధ్యక్షుడు ప్రసాద్ రాజు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా గజ్జల సంతోష్‌కుమార్, నారాయణమూర్తి, ఉపాధ్యాక్షులుగా గోపతి సురేష్, శివగణేష్, ఉదయ్ కిరణ్, విజయ్‌కుమార్, కార్యదర్శులుగా సునీల్‌రెడ్డి, హరిత, విజ్ఞాన్‌రెడ్డి, అమర్‌నాథ్, ట్రెజరర్‌గా ప్రహ్లాద్‌లను ఎన్నుకున్నారు. అదే విధంగా డివిజన్ ఇన్‌చార్జ్‌లుగా 1వ డివిజన్ భార్గవరెడ్డి, 15వ డివిజన్ సాయికృష్ణారెడ్డి, 16వ డివిజన్ రేపన్ కాశీ, 17వ డివిజన్ శివప్రసాద్,18వ డివిజన్ కృష్ణారెడ్డి, 19వ డివిజన్ కాసాని సంతోష్, 27వ డివిజన్ అశోక్‌నాయక్, 21 పావన్‌రెడ్డిలను నియమించడం జరిగిందని, ఈ నియామకాలు శనివారం నుంచి అమలులోకి వస్తాయని అధ్యక్షుడు ప్రసాద్‌రాజు తెలిపారు.

దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ నూతన కమిటీ ఎన్నిక

దుండిగల్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరచారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు దాసరి శ్యామ్ రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనె మల్లారెడ్డి సమక్షంలో నూతన కమిటీని ఎంపిక చేశామని అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి తెలిపారు. నూతన ఉపాధ్యక్షుడిగా నడికట్ల రోజా, ఎంబరి ఆంజనేయులు, ఆకినబోయిన సాయి యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా దమ్మగారి సీతారామిరెడ్డి తురాయి భానుగౌడ్, కోశాధికారిగా కొమ్ము ప్రసాద్, కమిటీ కార్యదర్శులుగా ఎస్. లత, రాజ్‌కుమార్, నర్సింహాచారి, మాలోత్ శివనాయక్‌లను నియమించామన్నారు.పార్టీ నాయకులు, కౌన్సిమెంబర్ మల్లేష్‌యాదవ్, సీనియర్ నాయకులు శ్రీశైలంయాదవ్, డి.ప్రభాకర్‌రెడ్డి, ఆకుల మల్లేష్, శ్రీనివాస్‌యాదవ్, నర్సింహాచారి, ఆకుల విజయ్, వెంకటేష్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

జీహెచ్‌ఎంసీ నిబంధనలు బేఖాతర్!

● ఇద్దరిపై కేసు నమోదు

జీడిమెట్ల, జూన్7 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం సాగించి అధికారుల ఉత్తర్వులను బేఖాతర్ చేసిన ఇద్దరు ఇంటి యజమానులపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ ప్రధాన రహదారిలో సంధ్యారాణి,శైలజ అనే ఇద్దరు మహిళల పేరు మీద అక్రమంగా భవన నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు పలుమార్లు అడ్డుకొని సీజ్ చేశారు. అయినా కూడా లెక్క చేయకుండా భవన నిర్మాణం పూర్తి చేసి ఆసుపత్రి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ ఆదేశాలను పట్టించుకోకుండా అక్రమంగా భవనం నిర్మించిన ఇద్దరిపై కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ నర్సింహ జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మురికి కూపంలా చింతల చెరువు

కాలనీల్లోని డ్రైనేజీ పైప్‌లైన్లను చెరువులో కలుపుతున్న వైనం

దుండిగల్, జూన్ 7(ఆంధ్రజ్యోతి) : నగరశివారు ప్రాంతాల్లోని పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఉన్న చెరువులు ప్రస్తుతం మురుగు కూపాలుగా మారి కంపుకొడుతున్నాయి. జనాభా పెరుగుదల నేపథ్యంలో విచ్చలవిడిగా వెలిసిన కాలనీల ప్రభావంతో డ్రైనేజీ ఎటూ పోలేని పరిస్థితి నెలకొంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రతి కాలనీలో సెప్టిక్ ట్యాంక్‌లను ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పటి నుంచి వాటికి ఎగనామం పెట్టి ఊరి చివరలో ఉన్న చెరువుల్లోకి డ్రైనేజీ లైన్లను కలుపుతున్నారు.


● ఈ నీటి కారణంగా దొమ్మరపోచంపల్లి గ్రామ ప్రధాన రహదారి పక్కనే ఉన్న చింతల చెరువు పూర్తిగా కలుషితమైంది. దీంతో ఆ రోడ్డు నుంచి రాకపోకలు సాగించే స్థానికులు చెరువు నుంచి వస్తున్న దుర్వాసనతో అల్లాడిపోతున్నారు.

● గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడే ఇక్కడ డ్రైనేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేసే విధానాన్ని తీసుకురావాలని తీర్మానం కూడా చేశారు. కానీ, అప్పటి నుంచి ఇప్పటి వరకు పాలకులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఇస్తున్న ఆమ్యామ్యాలకు అలవాటు పడి ఈ కార్యక్రమాన్ని మరుగున పడేశారు. దీని వల్ల ప్రస్తుతం చింతల చెరువుతో పాటు దుండిగల్‌లోని చిన్నదామెర చెరువు, పలు గ్రామాలలోని చెరువులు, కుంటలు పక్కపక్క కాలనీల నుంచి వస్తున్న డ్రైనేజీ నీటితో నిండి పోతున్నాయి.

● చెరువులో ఇప్పటి వరకు చేపల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులు చేపలను పెంచడమే మానేశారు. ఎందుకంటే చెరువుల్లో డ్రైనేజీ కలుస్తుండటంతో చెరువు పూర్తిగా పచ్చరంగులోకి మారి, చెత్తాచెదారంతో దర్శనమిస్తోంది. అధికారులు దీనిపై దృష్టి సారించి డ్రైనేజీ నీరు చెరువులో కలవకుండా చర్యలు తీసుకోవాలి. ఏ కాలనీ వారు ఆ కాలనీలో సెప్టిక్ ట్యాంక్‌లను ఏర్పాటు చేసుకొని డ్రైనేజీని అక్కడే శుద్ధి చేసుకుంటే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.




మురుగునీరు, చెత్తాచెదారంతో నిండిపోయిన చింతల చెరువు



డీపోచంపల్లిలోని చింతల చెరువు


ఆహ్లాదకరంగా మార్చాలి



మా గ్రామంలో ఉన్న చింతల చెరువు ఒకప్పుడు చక్కటి నీటితో ప్రజల సందర్శనార్థం ఉపయోగపడేది. కానీ రాను రాను జనాభా పెరుగుదలతో నూతనంగా కాలనీలు ఏర్పడి డ్రైనేజీని ఏర్పాటు చేసుకోకుండా నేరుగా చెరువులకు పైప్‌లైన్ ద్వారా డ్రైనేజీని వదులుతున్నారు. దీంతో చెరువు పూర్తిగా కలుషితమైంది. అధికారులు, ఇప్పటివరకున్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం ఇప్పటికైనా చింతల చెరువుకు వచ్చే డ్రైనేజీని నిలిపి గ్రామం పక్కనే ఉన్నది కాబట్టి ప్రజల సౌకర్యార్థం ఆహ్లాదకరంగా చెరువును అభివృద్ధి చేస్తే బాగుంటుంది.

- ముదిమ్యాల శ్యామ్‌గౌడ్, డీపోచంపల్లి వాసి

చింతల చెరువులో నీరు కలుషితం



దొమ్మర పోచంపల్లి గ్రామానికి ప్రధాన రోడ్డులో ఉన్న చింతల చెరువు ఒకప్పుడు మత్స్యకారులకు జీవనోపాధినిచ్చేది. చెరువు నీరు సాగుకు, తాగేందుకు కూడా ఉపయోగపడేది. కానీ గ్రామం చుట్టూ పెరిగిన కొత్త కొత్త కాలనీల కారణంగా జనాభా పెరిగి డ్రైనేజీని సెప్టిక్ ట్యాంక్‌లు ఏర్పాటు చేసుకోకుండా అధికారులు, పాలకుల కనుసన్నల్లో అడ్డగోలుగా రోడ్డును తవ్వించి డ్రైనేజీ పైప్‌లైన్లను చెరువుల్లో కలిపి నీటిని కలుషితం చేస్తున్నారు. ఐదేళ్ల క్రితమే డీపోచంపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానంలో చెరువులో డ్రైనేజీని కలుపొద్దని నిర్ణయించారు. ఎవరి కాలనీలో వారు సెప్టిక్ ట్యాంక్‌లను ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేసుకోవాలని నిర్ణయించారు. కానీ ఆ తీర్మానం అది అతీ, గతి లేకుండా పోయింది.

- బైండ్ల రమేష్, డీపోచంపల్లి